క్లుప్తంగా

పదోన్నతి పొందిన తహసీల్దార్‌కు సన్మానం

నిడదవోలు: రుడా డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది బదిలీపై రాజమహేంద్రవరం వెళుతున్న నిడదవోలు తహసీల్దారు ఎం.గంగ రాజును గురువారం రాత్రి స్థానిక లయన్స్ ఆడి టోరియంలో సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు తన ప్రసంగంలో నాలుగున్నరేళ్ల పాటు తహసీల్దా ర్‌గా పనిచేసిన గంగరాజు సేవలను కొనియా డారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినా రాయణ, ఎంపీపీ భాగ్యలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూర్యారావు, నిడదవోలు తహసీల్దారు నాగభూషణం, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు ముల్లపూడి శ్రీనివాస్ చౌదరి, సొసైటీ అధ్యక్షుడు సుంకవల్లి శ్రీహరి, మున్సి పల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మీ, ఎలగడ బాలరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్పర్శ లేని మచ్చలుంటే కుష్టు వ్యాధి లక్షణమే

నిడదవోలు: చర్మంపై కందిన, రంగుమారిన స్పర్శలేని మచ్చలు ఉంటే అది కుష్టువ్యాధి లక్ష ణంగా గుర్తించాలని వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి ఈ.తేజశ్రీ అన్నారు. పట్టణంలోని మోషే లెప్రసీ కాలనీలో శుక్ర వారం స్పర్శ, కుష్టు నివారణ పక్షోత్సవాలు నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన రీచ్ మీ స్వచ్ఛంద సంస్థ కో–ఆర్డినేటర్ రంగ నాథ్ ఇక్కడి కుష్టురోగుల గాయాలకు డ్రెస్సింగ్ చేశారు. జిల్లా క్షయ నివారణాధికారి కె.వీరలక్ష్మి ఆర్థిక సహాయంతో 20 మంది కుష్టు రోగులకు దుప్పట్లు, టవల్స్, పండ్లు పంపిణీ చేశారు. పీఎంఓలు ఎం.డేవిడ్, ఎ.వీర్రాజు, ఎస్.మోషే, ఎ.వీర్రాజు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గాయపరిచిన వ్యక్తికి ఆరు నెలల జైలు

నిడదవోలు రూరల్: మద్యం మత్తులో కొట్టి గాయపరిచిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ నిడ దవోలు జూనియర్ సివిల్ జడ్జి జి.రామకృష్ణ తీర్పు చెప్పారు. మండలంలోని రావిమెట్ల గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరా లను సమిశ్రగూడెం ఎస్సై ఎస్ఎన్‌వీవీ రమేష్ శుక్రవారం తెలిపారు. సెల్‌ఫోన్ విషయంలో తగాదా ఏర్పడి రావిమెట్లలో 2022 ఆగస్టు 27న కోపల్లి రామకృష్ణను అదే గ్రామానికి చెం దిన పెద్దిశెట్టి నాగరాజు మద్యం మత్తులో కొట్టి గాయపరిచాడు. రామకృష్ణ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై సుభానీ కేసు నమోదు చేశార న్నారు. ఈ ఘటనపై నేరం రుజువు కావడంతో నాగరాజుకు ఆరు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు వెల్లడించారన్నారు. ఈ కేసులో ఏపీపీ గంగాధర్, కోర్టు కానిస్టేబుల్ కె.సోమరాజు సహకరించినట్టు ఎస్సై పేర్కొన్నారు

ప్రమాదాలపై అవగాహన

కొవ్వూరు: రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొవ్వూరు మోటార్ వెహి కల్ ఇన్‌స్పెక్టర్ బి.స్వర్ణ శ్రీనివాస్ నాయక్ ఆధ్వ ర్యంలో స్థానిక రోడ్డు కం రైలు వంతెన వద్ద వాహనదారులకు భద్రతా ప్రమాణాలపై అవ గాహన కల్పించారు.కారు నడిపే ప్రతీ వ్యక్తీ విధిగా సీట్ బెల్ట్‌కచ్చితంగా ధరించాలని, ద్వి చక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరిం చాలని సూచించారు.వాహనదారులకు గులా బీ పువ్వులు అందజేసి వారిలో అవగాహన కల్పించారు. అసిస్టెంట్ ఎంవీఐ ఎండీ జమీర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షలో 150 మందికి వైద్యం

చాగల్లు: మండలంలోని చంద్రవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్ర వారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ మట్టా వీరాస్వామి కార్యక్రమానికి హాజరై రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వైద్యుల బృందం 150 మందికి సేవలు అందించారు.

బడుగుల నిజమైన గొడుగు జగన్

- 68 శాతం పదవులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రిది
- విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులు
- వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ ఇన్‌చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్
- పార్టీ కొవ్వూరు నియోజకవర్గ శ్రేణులతో పరిచయ భేటీ
- పాల్గొన్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



కొవ్వూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ ఇన్‌చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్. చిత్రంలో పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

కొవ్వూరు: బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజ్యాధికారంలో 68 శాతం పద వులు కేటాయించిన ఘనత దేశ చరిత్రలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఆ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ నాయకు లతో శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం లో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గూడూరి శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. బీసీలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరూ అండగా ఉం డాలని కోరారు. 33 సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు తీసుకొచ్చిన ఘనత ఒక్క జగన్ ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో మహానేత వైఎస్సార్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆరోగ్య సురక్ష , ఫ్యామిలీ డాక్టర్ వంటి పథకాల ద్వారా ప్రజల చెం తకే వైద్య సేవలు తీసుకెళ్లారన్నారు. విద్యా విధానం లో సమూల మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, నాడు–నేడు పథకం ద్వారా స్కూళ్ల రూపురేఖలను మార్చార న్నారు. అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన వంటి పథకాలతో విద్యార్థుల ఉన్నత చదువులకు బాటలు వేశారన్నారు. ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు మాట్లాడుతూ రాజమ హేంద్రవరం పార్లమెంటరీ చరిత్రలో బీసీ అయిన భరత్‌రామ్‌కు తొలిసారి ఎంపీగా అవకాశం కల్పిం చిన ఘనత ముఖ్యమంత్రి జగనమోహన్‌రెడ్డిదే అన్నారు. ఇప్పుడు రెండోసారి అదే సామాజిక వర్గా నికి చెందిన శ్రీనివాస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. గోదావరి జిల్లాల్లోని మొత్తం ఐదు ఎంపీ స్థానాల్లో ఏలూరు, నరసాపురం, రాజమహేంద్రవరం స్థానాలు మూడింటినీ బీసీలకు కేటాయించడం ఓ చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి తనను, సౌమ్యు డైన డాక్టర్ శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలి పించాలని కోరారు. పార్టీ నియోజకవర్గ నాయకు లను వెంకట్రావు ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు పరిచయం చేశారు.

మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మునిసి పల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, చాగల్లు ఎం పీపీ మట్టా వీరాస్వామి, వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, పార్టీ మండల శాఖల అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, చెల్లింకుల దుర్గామల్లేశ్వ రరావు, పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆత్కూరి దొరయ్య, నాయకులు తోట రామ కృష్ణ, ఉప్పులూరి సూరిబాబు, బొల్లిన సతీష్, మద్దుకూరి రవిప్రసాద్, దొమ్మేరు సొసైటీ అధ్య క్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, మారిన రామకృష్ణ, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, పరిమి సోమరాజు, జొన్నకూటి రోహిణి కోమలి, పిట్టా శ్రీనివాస్, గుమ్మడి శైలేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మూడు వార్డుల్లో 'తలారి' పరిచయ భేటీలు

కొవ్వూరు: అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూ రాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సార థ్యంలోని వైఎస్సార్ సీపీ మరోసారి అధికారం లోకి రావాలని ఎమ్మెల్యే, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం రాత్రి కొవ్వూరు పట్టణంలోని ఒకటి, రెండు, నాలుగు వార్డుల్లో వెంకట్రావు పర్యటించారు. పార్టీ వార్డు నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తు న్నందున నాయకులందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. తన క్యాంపు కార్యాల యాన్ని త్వరలోనే రెండో వార్డు వినాయకుడి గుడి వద్ద ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, చైర్ పర్సన్ బావన రత్నకుమారి, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

తాళ్లపూడి: రిటైర్డ్ లెక్చరర్ కల్లూరి చంద్రశేఖరమూ ర్తి ఆధ్వర్యంలో వేగేశ్వరపురానికి చెందిన సత్య సాయి భక్తులు శుక్రవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆ గ్రామంలోని హోమియో డాక్టర్ కృష్ణబాబు గృహం వద్ద వారి చేతుల మీదుగా సుమారు 400 మంది మహిళలకు చీరలు అందజేశారు.

ప్రతి పేదోడి ఇంటికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పందలపర్రులో గడప గడపకూ..
- పాల్గొన్న పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, గూడూరి శ్రీనివాస్

నిడదవోలు రూరల్: ప్రతి పేదవాడి ఇంటికి అభివృ ద్ధి ఫలాలు అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అజెండా అని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నా యుడు అన్నారు. మండలంలోని పందలపర్రు గ్రామంలో సర్పంచ్ పులుమంతుల నాగదుర్గ, వైఎ స్సార్ సీపీ నాయకుడు రామారావు ఆధ్వర్యంలో రెండో రోజు శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, తొలిసారి నియోజకవర్గానికి విచ్చేసిన వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్ల మెంటరీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు 57 నెలలుగా అందిన సంక్షేమ పథకాలను వివరించే బుక్‌లెట్‌లను అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పాలనలో పారదర్శకంగా అర్హతే ప్రామాణి కంగా పథకాలు అందిస్తున్నారన్నారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షల నిధులతో ప్రజలకు అవస రమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ఇదే అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌ను సీఎం చేయాల్సిన ఆవశ్యకత ఎం తైనా ఉందన్నారు. పందలపర్రు పంచాయతీ పరి ధిలో రూ.29.23 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.3.97 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రేషన్ కార్డులు, పింఛన్ల వంటి స్థానికుల సమస్యలు తెలు సుకుని వాటి పరిష్కారానికి అధికారులు వెంటనే కృ షి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులను డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు పరి చయం చేశారు. అనంతరం గ్రామంలో మహిళలు నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని వారి ద్దరూ పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, ఎమ్మెల్యే తనయుడు వరుణ్ సాయి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, ఉప సర్పంచ్ పినిశెట్టి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు శీలంశెట్టి సూర్యనారాయణ, పార్టీ రాష్ట్ర నాయకుడు ముళ్లపూడి శ్రీనివాస్‌కుమార్ చౌదరి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాములు గంగరాజు, భో గిరెడ్డి వరప్రసాద్ పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి జగన్ ప్రాధాన్యం

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పెరవలిలో మండల స్థాయి ఆసరా సంబరాలు
- లబ్ధిదారులకు రూ.18.64 కోట్ల నమూనా చెక్ అందజేత



ఆసరా సంబరంలో నమూనా చెక్ పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: సంక్షేమ పథకాల కేటాయింపులో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ, వారి ఆర్థిక వికాసానికి తోడ్పడుతు న్నారని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. నాలుగో విడత మండల స్థాయి వైఎస్సార్ ఆసరా సంబరాలు శుక్రవారం పెరవలిలో నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తొలుత దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ చిత్ర పటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. అనం తరం సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ జగనన్న అంటే ఓ నమ్మకం, ఓ భరోసా అన్నారు. ఆయన నిరంతరం ప్రజల సంక్షేమం కోసం తపన పడుతున్నారన్నారు. ఇచ్చిన హామీ మేరకు నాలుగో విడతగా మహిళలకు రుణమాఫీ సొమ్ము జమ చేశారన్నారు. ఈ సమావేశానికి ఇన్ని వేల మం ది మహిళలు ఉత్సాహంగా తరలి వచ్చారంటే వారికి జగన్ పై ఎంత అభిమానం ఉందో అర్థమవుతోం న్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన నాయ కులు ఇంటింటికీ వచ్చి లేని పోని అబద్ధాలు చెబుతా రని, వాటిని నమ్మొద్దని ఎమ్మెల్యే సూచించారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే జగనన్నకు మహిళలంతా ఆశీస్సులు, అందజేయాలని కోరారు. అనంతరం మండలంలోని 1531 డ్వాక్రా సంఘాలకు చెందిన 15,346 మంది లబ్ధిదారులకు రూ.18.64 కోట్ల నమూనా చెక్‌ను ఎమ్మెల్యే అందజేశారు. మండలం లోని దాదాపు ఎనిమిది వేల మంది సభ్యులు సమావే శానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు వరుణ్ సాయి, ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, ఎం పీడీఓ కె.హిమమహేశ్వ రి, వైఎస్సార్ సీపీ మం డల శాఖ అధ్యక్షుడు వీర మళ్ల సత్యనారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్య క్షురాలు కాలాబత్తుల సుజాత, మండల సమైక్య అధ్యక్షురాలు ఆగర్తి స్వరూపారాణి, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ సభ్యురాలు దొడ్డిగర్ల స్వాతి, ఏపీఎం నాగ రాజు, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్నపై హర్షం

ఉండ్రాజవరం: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డ్ ఇవ్వడంపై ఉండ్రాజవరం మండల బ్రాహ్మణమిత్ర సేవా సంఘం సభ్యులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ నరసింహా రావు మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదేళ్లు నడిపిన అపర చాణక్యుడని కొనియాడారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో సంఘం అధ్యక్షులు జ్యోసుల సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ఆకెళ్ల శ్రీని వాసు, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దోనేపూడి సుధాకర్, ఈ.సత్యకృష్ణ, రాపర్తి వెం కటరామయ్య, కె.గోపాలకృష్ణమూర్తి, కె.సత్యనారాయణ, దోనేపూడి శ్రీరామ్‌పవన్, వై మూర్తి ఉన్నారు.

జగన్ హయాంలో మారిన పల్లెల రూపురేఖలు

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- పెద్దేవంలో పలు అధికారిక కార్యక్రమాలు



పెద్దేవంలో సీసీ డ్రెయిన్‌కు శంకుస్థాపన చేస్తున్న తలారి వెంకట్రావు

తాళ్లపూడి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలు గున్నరేళ్ల పాలనలో గ్రామాల రూపురేఖలను పూర్తిగా మార్చారని గోపాలపురం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు అన్నారు. ఇంకా గ్రామాల్లో మిగిలిపోయిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. కాపు జేఏసీ నాయకుడు తోట రామకృష్ణ ఆ ధ్వర్యంలో శుక్రవారం పెద్దేవం గ్రామంలో నిర్వహిం చిన పలు అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. పెద్దేవంలో రూ.4 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే తలారి ప్రారంభించారు. గ్రామంలోని 10వ వార్డులో మురికి నీటి సమస్య పరి ష్కారానికి రూ. 2 లక్షలతో నిర్మించే కల్వర్టుకు, 8వ వార్డులో రూ.3 లక్షలతో నిర్మించే డ్రైన్‌కు, 6వ వార్డులో రూ.లక్షతో నిర్మించే అండర్ గ్రౌండ్ పైపులైన్ పనులకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శంకు స్థాపన చేశారు. కాగా పెద్దేవం గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టాలంటూ అసెంబ్లీలో ప్రస్తావిం చిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావును తోట రామకృష్ణ , వనిమిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్న కూటి పోసిరాజు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వర రావు, మలకపల్లి సొసైటీ అధ్యక్షుడు కుంటముక్కల కేశవనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, నాయకులు పోశిన శ్రీకృష్ణదేవరాయులు, పిట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి
- నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



యాదవోలులో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న డాక్టర్ హరిచందన

తాళ్లపూడి: విద్యార్థుల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని గోపాలపురం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చా ర్జి తలారి వెంకటరావు అన్నారు. శుక్రవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దేవం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను తలారి వెంకట్రావు చేతుల మీదుగా అం దజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్న కూటి పోశిరాజు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు పాల్గొన్నారు.

దేవరపల్లి: మండలంలోని మూడు పీహెచ్‌సీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలల విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రల (ఆల్బెండజోల్)ను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హరిచందన మాట్లాడుతూ దేవరపల్లి పీహెచ్‌సీ పరిధిలోని 7,053 మంది పిల్లలకు గాను 6,726 మందికి, యాదవోలు పీహెచ్‌సీ పరిధిలోని 6,247 మంది పిల్లలకు గాను 6,208 మందికి, గౌరీపట్నం పీహెచ్‌సీ పరిధిలోని 4200 మందికి గాను 3963 మందికి మాత్రలు పంపిణీ చేశామన్నారు. మొత్తం 16,897 మందికి మాత్రలు పంపిణీ చేశామన్నారు. మిగి లిన 593 మంది పిల్లలకు ఈ నెల 16న పంపిణీ చేస్తామని తెలిపారు.

చాగల్లు: జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చాగల్లు, బ్రాహ్మణగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లలు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 97 శాతం మాత్రల పంపిణీ పూర్తయ్యిం దని ఆయా పీహెచ్‌సీల వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎడ్ల తనూజ, కె.నిశిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జార్జి సుధీర్, పీహెచ్ఎన్ షేక్ జమీల హెల్త్ సూపర్‌వైజర్లు డీవీ రమణమూర్తి ఎస్ ఎల్‌కే ప్రభావతి, రాజశేఖర్, ఏఎన్ఎం లు, పారా మెడికల్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లజర్ల: మండలంలోని విద్యా సంస్థల్లో శుక్రవారం 98 శాతం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పూర్తయినట్టు నల్లజర్ల పీహెచ్‌సీ డాక్టరు గంగాధరరావు తెలి పారు. అపరిశుభ్రత వల్లే నులి పురుగులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయన్నారు. పాఠశాలల్లో బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఆల్బెండజోల్ మాత్రలు మింగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ భగవతి, సీహెచ్ఓ ప్రసాదరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.